

జయశంకర్ సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్ రెడ్డి
– కవాడిగూడ

సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న భాస్కరాచారి, వేణుగోపాలచారి, అంజయ్యాచారి, వినోద్‌చారి
– కాచిగూడ

నింబోలిఅడ్డా సరస్వతి శిశుమందిర్‌లో నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ చేస్తున్న జంగాల అనిల్‌కుమార్‌యాదవ్, నిరంజన్
– కాచిగూడ

ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని తెలంగాణ భవన్‌లో శుక్రవారం జరుపుకున్నారు. కార్యక్రమంలో వివిధ నియోజకవర్గాల నాయకులు, కార్వాన్ నియోజకవర్గం సీనియర్ నాయకులు యాద శ్రీనివాస్‌గుప్తా పాల్గొని సార్ విగ్రహానికి నివాళులర్పించారు.
- మెహిదీపట్నం

తెలంగాణ సిద్ధాంత కర్తకు ఘన నివాళి

చిక్కడపల్లి : జయశంకర్ సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్ఎస్ నాయకులు

ముషీరాబాద్ : జయశంకర్ వర్ధంతిసభ విద్యానగర్‌లో బీఆర్ఎస్ నాయకులు నిర్వహించారు. కె.సురేందర్, అనూరాధ, జెల్ల మాధవి, జగదీశ్, గిరి, జయప్రకాశ్, సుశీల్‌చంద్ర పాల్గొని జయశంకర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

చిక్కడపల్లి, జూన్ 21 : తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ అని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. జయశంకర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే అశోక్ నగర్ ప్రధాన రోడ్డులో ఉన్న సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ, గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడు రాకేశ్‌కుమార్, సీనియర్ నాయకుడు ముఠా నరేశ్, నాయకులు పున్న సత్యనారాయణ, ముచ్చకుర్తి ప్రభాకర్, పాశరం రవి, రవిశంకర్ గుప్తా, జీవై గిరి, ఎస్టీ ప్రేమ్, హెచ్. హనుమంతు పాల్గొన్నారు.

కాచిగూడ : జయశంకర్‌సార్ వర్ధంతి సందర్భంగా అంబర్‌పేట నియోజకవర్గం విశ్వకర్మ, మనుమయ సంఘం ఆధ్వర్యంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నియోజకవర్గం అధ్యక్షుడు నాగారం భాస్కరాచారి, ప్రధాన కార్యదర్శి వేణుగోపాలాచారి, సలహాదారు పడకంటి అంజయ్యాచారి, కోశాధికారి గొట్టాల వినోద్‌చారి, శ్రీహరిచారి, సంజీవచారి పాల్గొన్నారు.

రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి

మెహిదీపట్నం జూన్ 21 : రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని దక్షిణ, పశ్చిమ మండలం డీసీపీ ఉదయ్‌కుమార్‌రెడ్డి రౌడీషీటర్లను హెచ్చరించారు. వారం రోజుల్లో ఆసిఫ్‌నగర్ డివిజన్‌లో రెండు హత్యలు చోటు చేసుకోవడంతో రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. నగర సీపీ ఆదేశాల మేరకు కుటుంబ సభ్యుల సమక్షంలో గోల్కొండ ఏసీపీ కార్యాలయంలో శుక్రవారం రాత్రి డీసీపీ ఉదయ్ కుమార్‌రెడ్డి, ఏసీపీ సయ్యద్ ఫయాజ్‌తో కలిసి రౌడీషీటర్లను హెచ్చరించారు. ఆసిఫ్‌నగర్ డివిజన్‌లో.. ఆసిఫ్‌నగర్,హబీబ్‌నగర్ పీఎస్ పరిధిలోని రౌడీషీటర్లకు ఆసిఫ్‌నగర్ ఏసీపీ కార్యాలయంలో దక్షిణ, పశ్చిమ మండలం అదనపు డీసీపీ అష్వాక్ అహ్మద్, ఏసీపీ కిషన్ కుమార్, ఇన్‌స్పెక్టర్లు వెంకటేశ్వర్లు, రాంబాబులతో కలిసి కౌన్సెలింగ్ నిర్వహించారు. పేరు మోసిన రౌడీషీటర్లు జంగ్లీ యూసుఫ్, మహ్మద్ ఖైసర్ అలియాస్ చోర్ ఖైసర్‌ల కార్యకలాపాల గురించి ఆరా తీసి వారిని అదనపు డీసీపీ అష్వాక్ అహ్మద్ మందలించారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాటం

వాటర్ వర్క్స్ ఉద్యోగులు, కార్మికుల సమస్యల పరిష్కారానికి యూనియన్ పోరాడుతుందని వాటర్ వర్క్స్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు జి.రాంబాబు యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ జి. లక్ష్మీనారాయణ అన్నారు. నవోదయ కాలనీలోని వాటర్ వర్క్స్ 3వ డివిజన్ జనరల్ మేనేజర్ మహేందర్ నాయక్‌ను ఆయన కార్యాలయంలో కలిసి ఉద్యోగులు, కార్మికుల సమస్యల పరిష్కారానికి వినతిపత్రం సమర్పించారు. వాటర్ వర్క్స్ ఎంప్లాయీస్ యూనియన్ చీఫ్ వైస్ ప్రెసిడెంట్ బి.కొమురయ్య, కార్వాన్ సెక్షన్ నాయకులు ఆర్.వెంకటేశ్, జి. లక్ష్మణ్, డి. మహేశ్, ఎస్. శ్రీను, ఎం.నాగేందర్ పాల్గొన్నారు.
- అబిడ్స్

హైదరాబాద్ కీ షాన్ ఉస్మానియా దవాఖాన

- ఎంఆర్ఐ, ఆధునీకరించిన మెడికల్ ఓపీ, మోడ్రన్ కిచెన్ల ప్రారంభం
- భవనం కట్టడంపై సీఎంతో చర్చించి నిర్ణయం తీసుకుంటాం
- వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

మోడ్రన్ కిచెన్‌ను ప్రారంభించి, డైట్‌ను ఆసక్తిగా తిలకిస్తున్న మంత్రి దామోదర రాజనర్సింహ

సుల్తాన్‌బజార్, జూన్ 21: ఉస్మానియా దవాఖాన హైదరాబాద్ షాన్ అని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. శుక్రవారం ఉస్మానియా దవాఖానలోని కులీకుతుబ్ షా భవనంలో రూ. 13.97 కోట్ల నిధులతో ఏర్పాటు చేసిన ఎంఆర్ఐ, ఓపీ బ్లాక్‌లోని మొదటి అంతస్తులో రూ.55 లక్షలతో ఆధునీకరించిన మెడికల్ ఓపీ, ఏఆర్‌టీ సెంటర్లను, రూ. 2.16 కోట్లతో ఆధునీకరించిన మోడ్రన్ కిచెన్లను ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్‌యాదవ్, ఎమ్మెల్సీలు ఎం.ఎస్. ప్రభాకర్‌రావు, సురభి వాణీదేవి, మీర్జా రహమత్ బేగ్, గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్, కార్పొరేటర్ శంకర్ యాదవ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1951లో నిర్మించిన జీఎన్ఎం నర్సింగ్ కాలేజీ హాస్టల్ శిథిలావస్తకు చేరడంతో నూతన హాస్టల్ భవనాన్ని నిర్మిస్తామని అన్నారు. త్వరలో హెల్త్ పాలసీపై కీలకమైన నిర్ణయం తీసుకోబోతున్నట్లు ఆయన వివరించారు. ప్రైమరీ, సెకండరీ హెల్త్ వైద్య విభాగాలను బలోపేతం చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. ఉస్మానియా దవాఖానకు నూతన భవనం విషయమై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చిస్తానన్నారు. పేదలకు ప్రామాణికంతో కూడిన విద్య, మెరుగైన వైద్యాన్ని అందించడమే ప్రభుత్వ బాధ్యత అన్నారు. ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్‌లో అన్ని ధరలను రివైజ్ చేయడం జరుగుతుందన్నారు.

డైట్ వివరాలు తెలుసుకున్న మంత్రి

డైట్ వివరాలను డైటీషియన్ జగదీశ్వర్, సూపరింటెండెంట్ డాక్టర్ నాగేందర్ మంత్రికి వివరించారు. వైద్యుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ వైద్యుల సంఘం ప్రతినిధులు డాక్టర్ బి. రమేశ్, డాక్టర్ పల్లం ప్రవీణ్, డాక్టర్ సిద్దిపేట రమేశ్, డాక్టర్ క్రిష్ణారెడ్డి, డాక్టర్ రంగా అజ్మీరాలు వినతి పత్రం అందజేశారు. హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రభుత్వ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చోంగ్తు, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్‌వీ కర్ణణ్, ఉస్మానియా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నరేంద్రకుమార్, టీజీఎంఎస్ఐడీసీ చీఫ్ ఇంజినీర్ దేవేందర్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ చలపతిరావు, సూపరింటెండెంట్ ఇంజినీర్ డి.సురేందర్‌రెడ్డి, ఆర్డీవో మహిపాల్, ఎమ్మార్వో ప్రేమ్‌కుమార్, దవాఖాన అడిషనల్ సూపరింటెండెంట్ డాక్టర్ త్రివేణి పాల్గొన్నారు.

ఆరోగ్య మిత్రలకు డాటా ప్రాసెసింగ్

ఆఫీసర్ క్యాడర్‌ను కల్పించాలి

చిక్కడపల్లి, జూన్ 21: ఆరోగ్య మిత్రలకు డాటా ప్రాసెసింగ్ ఆఫీసర్ క్యాడర్‌ను కల్పించాలి, కనీస వేతనం రూ.35వేలతో పాటు టీఏ, డీఏ ఇవ్వాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు భూపాల్ డిమాండ్ చేశారు. శుక్రవారం సాయంత్రం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ తెలంగాణ ఆరోగ్య మిత్రల రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా యూనిన్ గౌరవ అధ్యక్షుడు భూపాల్ హాజరై మాట్లాడారు. యూనియన్ ఆరోగ్యశ్రీ విభాగం అధ్యక్షుడు గిరి యాదయ్య, ప్రధాన కార్యదర్శి ఎం. కుమార్, అన్ని జిల్లా ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

నిష్పక్షపాతంగా..

బదిలీలు చేపట్టాలి

రాష్ట్రంలోని ప్రభుత్వ డాక్టర్లకు ప్రతి సంవత్సరం నిష్పక్షపాతంగా డీఎంఈ నేతృత్వంలో జనరల్ బదిలీలు చేపట్టాలని భారత్ ముక్తి మోర్చా అధ్యక్షుడు వలిగి ప్రభాకర్ ఎరుకల రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ఎలాంటి రాజకీయ ప్రలోభాలకు లోనుకాకుండా రెండు, ఐదేండ్లు పూర్తి చేసుకున్న ప్రతి డాక్టర్‌కు బదిలీ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.
- రవీంద్రభారతి

మహిళా సాధికారతతోనే సమాజాభివృద్ధి

ముషీరాబాద్, జూన్ 21: మహిళా సాధికారతతోనే సమాజం అభివృద్ధి పథంలో పయనిస్తుందని జార్ట్ టెలిగ్రాఫ్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజు కుమార్‌దాస్ అన్నారు. నైపుణ్య ఇండియా కార్యక్రమంలో భాగంగా లిండే ఆక్సిజన్ సంస్థ, జార్ట్ టెలిగ్రాఫ్ సంస్థల ఆధ్వర్యంలో పేషెంట్ రిలేషన్ షిప్ అంశంపై శిక్షణ పొందిన సాధన పారా మెడికల్ కళాశాల విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రదానోత్సవం రాంనగర్‌లో జరిగింది. కార్యక్రమంలో సాధన పారా మెడికల్ కాలేజీ కరస్పాండెంట్ మహమ్మద్ ఆసిఫ్, లిండే అక్సిజన్ సంస్థ ప్రాజెక్టు ఇన్‌చార్జి అనూరాధ పాల్గొన్నారు.

తెలంగాణ భాషాసాంస్కృతిక శాఖ లేఖిని రచయితల వేదిక ఆధ్వర్యంలో రచయిత్రి అల్లూరి లక్ష్మి రచించిన మలి సంజకెంజాయ నవల అవిష్కరణ శుక్రవారం రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో నిర్వహించారు. సభకు ప్రముఖ రచయిత్రి డాక్టర్ సి.భవానిదేవి ఈ సభకు అధ్యక్షత వహించగా, సయ్యద్ సలీం గ్రంథావిష్కరణ చేశారు. గౌరవ అతిథిగా సీనియర్ పాత్రికేయులు జి.వల్లీశ్వర్ , ఆత్మీయ అతిథిగా నవల రచయిత్రి హైమ భార్గవ్ నవలను విశ్లేషించారు.
- రవీంద్రభారతి

నీట్ పరీక్షను

రద్దు చేయాలి

కాచిగూడ, జూన్ 21: నీట్ పరీక్ష అవకతవకలపై విచారణ జరిపి, వెంటనే రద్దుచేయాలని, నీట్ విద్యార్థులకు మద్దతుగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మోతె రోహిత్ ఆధ్వర్యంలో శుక్రవారం బర్కత్‌పుర చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. కాచిగూడ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీకాంత్‌రెడ్డి నేతృత్వంలో యూత్ కాంగ్రెస్ విద్యార్థులను అరెస్ట్ చేశారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. నియోజకవర్గంలోని 14 పేద కుటుంబాలకు కల్యాణలక్ష్మి చెక్కులను శుక్రవారం ఎమ్మెల్యే, హిమయత్‌నగర్ తాసీల్దార్ సంధ్యరాణితో కలిసి అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదలకు సంక్షేమ పథకాలను అమలు చేయడంలో కేసీఆర్ హయాంలో తెలంగాణ మొదటిస్థానంలో ఉందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎమ్మార్వో రఘు విష్ణు పాల్గొన్నారు.
- కాచిగూడ

అందరికీ నాణ్యమైన విద్య

అందరికీ నాణ్యమైన విద్య ప్రభుత్వ బడుల్లోనే అందుతోందని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. శుక్రవారం అంబర్‌పేట డివిజన్ సీపీఎల్ లకోటియా ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులను డిప్యూటీ ఈవో విజయలక్ష్మితో కలసి సన్మానించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సుశీలమ్మ, ఉపాధ్యాయులు రజి, శ్రీధర్ పాల్గొన్నారు.
- గోల్నాక

మేరు కులస్తులకు ప్రాధాన్యత ఇవ్వాలి

మేరు కులస్తులకు నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత కల్పించాలని కాంగ్రెస్ ఓబీసీ సెల్ సీనియర్ జనరల్ సెక్రటరీ పొల్కం శ్రీనివాస్ మేరు నాగర్‌కర్నూలు ఎంపీ మల్లు రవిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఆదిమూలం శంకర్, పొల్కం వినయ్ రాజ్, శివకుమార్ పాల్గొన్నారు.
- అబిడ్స్

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి జానారెడ్డిని శుక్రవారం మైనార్టీ విభాగం రాష్ట్ర నాయకులు సయ్యద్ ఫరూఖ్ పాషా ఖాద్రి మర్యాద పూర్వకంగా కలిసి సన్మానం చేశారు.
- మెహిదీపట్నం

పత్రీజీ ధ్యాన మహా యజ్ఞం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ధ్యాన భాగ్యనగర్ ట్రస్ట్ సభ్యులు – అబిడ్స్

సమస్యలు పరిష్కరించండి

హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ కలిసి నియోజకవర్గంలోని పలు సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కోరారు.
- మెహిదీపట్నం

రైలు ఢీకొని ఆటోడ్రైవర్ మృతి

కాచిగూడ, జూన్ 21: పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని ఓ ఆటోడ్రైవర్ మృతి చెందాడు. కాచిగూడ రైల్వే హెడ్ కానిస్టేబుల్ సమ్మయ్య కథనం ప్రకారం.. సుల్తాన్‌షాహీ ప్రాంతానికి చెందిన నర్సింగ్ (27) ఆటోడ్రైవర్. గురువారం రాత్రి యాకుత్‌పుర–ఉప్పుగూడ రైల్వే స్టేషన్ల మధ్య పట్టాలు దాటుతుండగా గుర్తు తెలియని రైలు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు. కేసులోఉన్నది.

యువతి వీడియో

చిత్రీకరిస్తున్న యువకుడి రిమాండ్

కాచిగూడ : ఓ యువతి స్నానం చేస్తుండగా వీడియో చిత్రీకరిస్తున్న యువకుడిని కాచిగూడ పోలీసులు అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ పి.లక్ష్మీకాంత్‌రెడ్డి, అడ్మిన్ ఎస్సై డి.సుభాష్ కథనం ప్రకారం.. నల్లకుంట డివిజన్‌లోని గాంధీనగర్(లంక)కు చెందిన జల్‌పేశ్ డెకొరేషన్ పనులు చేస్తాడు. అదే ప్రాంతానికి చెందిన 26 ఏండ్ల యువతి ఇంట్లోని బాత్‌రూమ్‌లో స్నానం చేస్తుండగా.. చూస్తూ జల్‌పేశ్ ఆమెను వీడియో తీస్తున్నాడు. గమనించిన యువతి వెంటనే కాచిగూడ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న అడ్మిన్ ఎస్సై శుక్రవారం జల్‌పేశ్‌ను అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు.

యోగాతోనే.. సంపూర్ణ ఆరోగ్యం

అంబర్‌పేట : యోగా గురువు హనుమాన్‌వర్మ ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, మాజీ కార్పొరేటర్ కాలేరు పద్మ

అబిడ్స్ : ఇమ్లిబన్ పార్క్‌లో యోగాసనాలు వేస్తున్న బజరంగ్ సేనా రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్‌రావు

కార్వాన్ నియోజకవర్గం లంగర్‌హౌస్ డివిజన్ బాపూఘాట్‌లో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని యోగా కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా నేర్చుకునే వారు సామూహికంగా యోగాసనాలు వేశారు. మెహిదీపట్నం సింధు కాలేజీ విద్యార్థినులు శుక్రవారం కాలేజీ ఆవరణలో యోగాసనాలను వేశారు. - మెహిదీపట్నం

యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని సింగరేణి భవన్‌లో శుక్రవారం నిర్వహించిన వేడుకలలో డిప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బాల కోటయ్య ముఖ్య అతిథిగా పాల్గొని యోగా వల్ల కలిగే ప్రయోజనాలను వివరించగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ తెలంగాణ కో ఆర్డినేటర్ మురారి మోహన్ ఉద్యోగులకు ప్రాణాయామ ప్రక్రియలు యోగాసానాలు వేయించారు.
- తెలుగు యూనివర్సిటీ

యోగాదినోత్సవాన్ని పురస్కరించి నాంపల్లి కోర్టులో బార్ అసోసియేషన్, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి అరుణాకుమారి సమక్షంలో నాంపల్లి కోర్టులకు చెందిన మెజిస్ట్రేట్లు, జడ్జీలు యోగాలో పాల్గొన్నారు. నాంపల్లి కోర్టుల ఇన్‌చార్జి, జిల్లా జడ్జీ సురేశ్, ఒకటవ అదనపు మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జీ రమాకాంత్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజ్యవర్ధన్‌రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.
- నాంపల్లి కోర్టులు, జూన్ 21 (నమస్తే తెలంగాణ)

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని అంబేద్కర్‌కళాశాల డైరెక్టర్ రిషికాంత్ అన్నారు. బాగ్‌లింగంపల్లిలోని అంబేద్కర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1,2,3 ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు.
- చిక్కడపల్లి

అన్నారు. యోగా డే సందర్భంగా కోఠి ఆర్ఎఫ్‌పీటీసీ యూపీహెచ్‌సీ ఆవరణలో కింగ్‌కోఠి ఎస్‌పీహెచ్‌వో డాక్టర్ పద్మజ , మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మనోజ్‌రెడ్డితో కలిసి స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లతో యోగా చేయించారు.
- సుల్తాన్‌బజార్

నిరసన ర్యాలీలో నాయకులు

అబిడ్స్, జూన్ 21: నీట్ పరీక్ష అవకతవకలకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో గోషామహల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. గాంధీభవన్ నుంచి నిర్వహించిన ర్యాలీలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌లు, మాజీ ఎంపీ మందడి అంజన్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్, బి. వెంకట్, నీలిమ, మెట్టు సాయికుమార్, ఖైరతాబాద్ డీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ కార్పొరేటర్ పరమేశ్వరిసింగ్, నాయకులు సంతోష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

వివిధ కోర్సుల పరీక్షా ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 21: ఓయూ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు తెలిపారు. బ్యాచ్‌లర్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ, ఎంబీఏ (టెక్నాలజీ మేనేజ్‌మెంట్) మొదటి సెమిస్టర్, మూడేండ్లు, ఆరేండ్ల ఫార్మ్‌డీ కోర్సుల ఫలితాలను విడుదల చేశామని చెప్పారు. ఫలితాల కోసం www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

బీఏ ఓరియంటల్ లాంగ్వేజెస్

పరీక్షా ఫీజు స్వీకరణ

ఓయూ పరిధిలోని బీఏ ఓరియంటల్ లాంగ్వేజెస్ కోర్సు పరీక్షా ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు తెలిపారు. ఈ కోర్సు రెండు, నాలుగు, ఆరో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షా ఫీజును వచ్చే నెల 2లోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. రూ.500 అపరాధ రుసుంతో 8 వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను వచ్చే నెలలోనే నిర్వహించనున్నట్లు తెలిపారు.

వివిధ కోర్సులపరీక్షా తేదీల ఖరారు

ఓయూ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు తెలిపారు. బీఈడీ (ఓడీఎల్) మూడు, నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాగ్ పరీక్షలను ఈ నెల 25 నుంచి, మాస్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ (ఎంపీఈడీ) రెండో సెమిస్టర్ రెగ్యులర్, మొదటి సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షలను వచ్చే నెల 3నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. దూరవిద్యాకేంద్రం ద్వారా అందించే పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ డేటా సైన్స్ రెండో సెమిస్టర్ మెయిన్, మొదటి సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షలను ఈ నెల 25 నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్షా తేదీ ల పూర్తి వివరాలను www.osmania.ac.inలో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

6 నుంచి సీపీజీఈటీ పరీక్షలు

రాష్ట్రవ్యాప్తంగా అన్ని యూనివర్సిటీల పరిధిలో అన్ని పీజీ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే సీపీజీఈటీ – 2024 పరీక్షల తేదీలను ఖరారు చేసినట్లు సీపీజీఈటీ కన్వీనర్ ప్రొఫెసర్ ఐ. పాండురంగారెడ్డి తెలిపారు. సీపీజీఈటీని ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా 45 సబ్జెక్టులలో పరీక్షలను వచ్చే నెల 6 నుంచి 15 వరకు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. రోజూ మూడు సెషన్లలో ఈ పరీక్షలు జరుగుతాయని చెప్పారు. పరీక్షలకు సంబంధించిన హాల్‌టికెట్లను వచ్చే నెల 3 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. ప్రవేశ పరీక్షలను ఆన్‌లైన్ విధానంలో నిర్వహిస్తామని వివరించారు. ఇతర వివరాలకు www.osmania.ac.in, www.cpget.tsche.ac.in, www.ouadmissions.com లో చూసుకోవచ్చని సూచించారు.